


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 3 ఏప్రిల్ 2025


## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నిరంకుశ

రాచరికాలకుసంజీవరెడ్డిగా పోరాడిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ యోధుడి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ వందల ఏళ్ల కిందటే రాజకీయ, సామాజిక సమానత్వానికి, సబ్బండ వర్గాలను ఏకం చేసి పోరాటాలను నడిపిన మహనీయుడు సర్వాయి పాపన్నగౌడ్ అని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నా,ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత రావు తదితరులు నేతలు పాల్గొన్నారు.

## గ్రూప్ I విజేత
### పూజ యాదవ్‌కు సన్మానం



మిగతా 5లో

## బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై కేసీఆర్ సమీక్ష



మిగతా 5లో

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి : అదనపు కలెక్టర్ నాగేష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు అదనపు కలెక్టర్ నగేష్, బీసీ సంఘం నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు.సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు.సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహెూన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి వ్యక్తి మృతి - కుటుంబ సభ్యుల ఆవేదన
### పైడిగుమ్మల్ గ్రామంలో విషాదం






మిగతా 5లో

# కొల్చారం ఉగాది వేడుకల్లో విశ్వకర్మలు



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల హెడ్ క్వార్టర్ లో ఉగాది వేదికలు ఘనంగా జరుపుకున్న విశ్వకర్మలు సృష్టి ఆది నుంచి ఋషుల ఒరవడితో సంతరించుకున్న బ్రహ్మత్వం వీరిది, ఆనాడు దేవ బ్రాహ్మణులుగా పిలువబడ్డ వారు విశ్వ బ్రాహ్మణులు. సృష్టి ఆరంభం ముందు మొదటి ఋషి బ్రహ్మ యొక్క సంతతి కి చెందిన వారు విశ్వ బ్రాహ్మణులు కొల్చారంలో ఉగాది ఉత్సవాలు ఘనంగా జరుపుకున్న విశ్వకర్మ సభ్యులు కొల్చారం గ్రామంలో ని స్థానిక కాళికాదేవి ఆలయంలో విశ్వకర్మలు వారి యొక్క పనిముట్లు ఉగాది అమావాస్య పురస్కరించుకొని అమ్మవారి ఆలయంలో పెట్టి పూజలు నిర్వహించుకుంటారు ఈ పండగ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు ఐదు రోజులపాటు వారి పని ముట్లకు ధూప దీప నైవేద్యాలతో ఘనంగా పూజలు నిర్వహిస్తారు ఉగాది రోజు గ్రామస్తుల తోపాటు కొల్చారం గ్రామంలోని గ్రామ దేవతల దుర్గమ్మ ఆలయం ఎల్లమ్మ ఆలయం ఆంజనేయ స్వామి స్థానిక కాళికాదేవి ఆలయాలకు బండ్లు ఊరేగింపు నిర్వహించారు ఐదవ రోజు విశ్వబ్రాహ్మణులు కాళికాదేవి ఆలయంలోని పల్లకి సేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు కాళికాదేవి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో కూర్చోబెట్టి ఊర్లోని వీధుల్లో తిప్పి గ్రామంలోని చెరువులో దేవత మూర్తికి స్నానం నిర్వహించి తిరిగి కాళికాదేవి ఆలయంలోకి తెస్తారు ఈ కార్యక్రమాన్ని ఘనంగా కనుల పండగ జరిపి కాళికాదేవి కృపకు పాత్రులు అవుతారు ఆలయంలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆలయంలోని వారి పనిముట్లను ఇంటికి తీసుకెళ్తారు ఈ కార్యక్రమంలో కాళికాదేవి గుడికి సింహద్వారాన్ని బహుకరించిన నర్సింలు చారిని కప్పి సత్కరించారు అలాగే చాలా రోజుల నుంచి గుడి పూజారిగా పూజలు అందిస్తున్న పాండురంగ చారిని శాలువాకప్పి సత్కరించుకున్నారు ఈ కార్యక్రమంలోవిశ్వకర్మ మండల అధ్యక్షుడు ప్రభాకర్ చారి,మాట్లాడుతూ ఉగాది పండుగ నూతన సంవత్సర దినముగా పాటించాలని కోరుకుంటూ ఈ సంవత్సరం వర్షాలు బాగా పడాలని పాడి పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో, కొల్చారం మండల విశ్వకర్మ అధ్యక్షులు ప్రభాకర్ చారి కొల్చారం అధ్యక్షులు కమ్మరి శ్రీనివాస్ చారి ఉపాధ్యక్షుడు వడ్ల బ్రహ్మాచారి, వడ్ల నరసింహ చారి కృష్ణమూర్తి చారి శివకుమార్ చారి రాజు చారి పాండురంగ చారి శ్రీనివాస్ చారి విశ్వకర్మ సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని దేవి కృపకు పాత్రులు అయ్యారు.

## పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్గా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి



ఎర్రవల్లి ఫామ్ హౌస్లో ఉమ్మడి మెదక జిల్లా బీఅర్ఎస్ నేతలతో మాజీ ముఖ్య మంత్రి కేసీఅర్ ,మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ,బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం అయ్యారు.ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ లో ఏర్పాటు చేసే భారీ బహిరంగసభకు కే.సి.ఆర్ ది శనిర్దేశం చేశారు.పటాన్చెరు నియోజకవర్గం నుంచి బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పటాన్చెరు కోఆర్డినేటర్ గా నియముంచడం జరిగింది .బి.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావించి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జరిపేందుకు సన్నాహాలు గురించి చర్చించారు.ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. అలాగే ప్రతీ ఊరు నుంచి జెండా ఆవిష్కరించి, జనసమీకరణ చేసి సభ ను విజయవంతం చేయాలని వారు కోరారు.వారి తో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## డ్రైనేజీ అస్తవ్యస్తం రోడ్డుపై పారుతున్న మురికినీరు – పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీ

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ప్రతి రోజు విధిగా పారిశుధ్య నిర్వహణ చేపటాల్సిన గ్రామపంచాయతీ శాఖ అలసత్వం వహిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో రాజీవ్ రహదారి రోడ్డు పక్కన డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో మురికినీరు రోడ్లపై పారుతుంది.దీంతో వారం రోజుల నుండి ప్రజలు అవస్థలుపడుతు మురికి నీరు రోడ్డుపైనే నిల్వ ఉండటంతో చుట్టూ పక్కన నివసిస్తున్న వారు ఇబ్బందులు,మురికినీరు రోడ్డుపైనే నిలుస్తుండడంతో పరిసరాలు దుర్గంధభరితంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.సాయంత్రం అయితే చాలు దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. మురుగునీరు పోవడానికి డ్రైనేజీ మూసుకో పోవడంతో పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన వెంకట్ గౌడ్ (గజిని)

కొల్చారం మేజర్ న్యూస్: కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన నెల్లి రాములు గత 12 రోజుల క్రితం గాలి వాన బీభత్సవానికి కరెంటు స్తంభం విరిగి మీద పడడంతో రెండు కాలు విరిపోయి చికిత్స పొందుతూ సోమవారం రోజు మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) బుధవారం రోజు వెంకటాపూర్ లో మృతుని ఇంటికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలుపుతూ రాములు ప్రకృతి వైపరీత్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని మృతుని కుటుంబ సభ్యులకు



తనవంతుగా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది నర్సింలు, పుల్లబోయిన దుర్గేష్ , కొమ్ముల రాజాగౌడ్, నెల్లి కిష్టయ్య, శేకులు, నగేష్ తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పేట ఎస్ఐ శంకర్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని బస్టాండ్ వద్ద సైబర్ నేరాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో జరుగుతున్న మోసాల గురించి .. బెట్టింగ్ యాప్స్ గురించి ప్రజలు మోసపోతున్నారని వివరించారు.. ముఖ్యంగా యువత ఐపిఎల్ లో బెట్టింగ్ పెట్టి చాలామంది మోసపోయి వారి డబ్బులను కోల్పోతున్నారన్నారు.. గుర్తుతెలియని లింకులను ఓపెన్ చేయవద్దని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణం కోసం విరాళాల సేకరణ



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని రామాలయం పునర్నిర్మానం కోసం పెద్ద శంకరంపేటలోని అంబేద్కర్ కాలనీ నుండి ఆలయ కమిటీ బాధ్యులు బుధవారం విరారాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.. ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట లోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఆలయ పునర్నిర్మాణం ఆహ్వాన పత్రిక అందజేస్తూ గ్రామస్తుల నుండి విరాళాలను సేకరిస్తున్నారు.. పేటలో భవ్యమైన రామ మందిర నిర్మాణం కోసం ప్రతి ఒక్కరి నుండి విరాళాలను సేకరిస్తున్నట్లు ఆలే కమిటీ బాధ్యులు వివరించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు.. ఆలయ కమిటీ బాధ్యులు జంగం శ్రీనివాస్.. అలుగుల సత్యనారాయణ.. మురళీ పంతులు.. కందుకూరి రవీందర్.. ఆర్ఎన్ సంతోష్ కుమార్.. అన్నారం సత్యనారాయణ.. గంగారెడ్డి. రాగం శ్రీనివాస్.. సర్వేశ్వర్ . విట్టల్ రెడ్డి.. డాక్టర్ అనిల్ .సీతారామారావు దేశ్పాండే.. సతీష్ గౌడ్.. శంకరయ్య లక్ష్మణ్ సంతోష్ కుమార్ అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా పెద్ద శంకరంపేట లోని రామాలయంలో బుధవారం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో హోమం నిర్వహించారు.. సాయంత్రం పీట పట్టణ పురవీధుల గుండా సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఉంచి పల్లకి సేవ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు.. ఆలే కమిటీ బాధ్యులు జంగం శ్రీనివాస్ మురళి పంతులు కందుకూరి రవీందర్ అలుగుల సత్యనారాయణ సంతోష్ కుమార్.. అధిక సంఖ్యలో యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మెదక్ నెంబర్ వన్

✦ 200 కోట్లతో ఇంటిగ్రేట్ కాంప్లెక్స్ స్కూల్ మంజూరు

✦ 14 కోట్ల 50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు

రామాయంపేట మేజర్ న్యూస్ :అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మెదక్ నియోజకవర్గం అగ్రగామిగా నిలుస్తుందని స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్ తెలిపారు. బుధవారం రామాయంపేట మండలంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పర్యటించారు. దామరచెరువు గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పలువార్డుల్లో సుమారు రూ. 14. 50కోట్లతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ %ా



%. రామాయంపేట పట్టణ, మండల అభివృద్ధికి 30 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించడం జరిగిందని, పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినట్లు చెప్పారు. ప్రత్యేకంగా 14 కోట్ల 50 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు200 కోట్లతో ఇంటిగ్రేట్ కాంప్లెక్స్ స్కూల్ మంజూరు 7 కోట్లతో అమృత్ పథకం ద్వారా మంజూరు అయ్యాయని అన్నారు. ప్రజా ప్రభుత్వం అయిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే దారిద్య రేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. రామాయంపేట పట్టణంలో గత పది సంవత్సరాల్లో చేయని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే ఎంతో అభివృద్ధి జరిగినట్టు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ వార్డులలో సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూనే





ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం అమలుతో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట తాసిల్దార్ రజిని, డి ఎం సివిల్ సప్లై సురేష్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు మార్కెట్ కమిటీ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, వై రమేష్ రెడ్డి, పార్టీ నాయకులు గాజవాడ నాగరాజు దేమే యాదగిరి, ఏనిశెట్టి సంతోష్ గుప్త యాద నాగరాజు చింతల స్వామి నరేష్ , చిలుక గంగాధర్, సుందర్ సింగ్, ఎనిశెట్టి అశోక్, అల్లాడి వెంకటి, బైరం కుమార్, చింతల యాదగిరి, అనిల్ కుమార్, దేవుని రాజుతో పాటు సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సి యు విద్యార్థుల పై లాఠీచార్జి అమానుషం

● ప్రజాస్వామ్యాన్ని పరిహాసమాడుతున్న కాంగ్రెస్ సర్కార్ : గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ మేజర్ న్యూస్: తమ చుట్టూ ఉన్న ప్రకృతిని, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ పోరాటం నిర్వహిస్తున్న హెచ్సీయూ విద్యార్థులపై లాఠీచార్జి చేయడం అమానుషమని, ప్రజాస్వామ్యాన్ని పరిహసించే విధంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తున్నదని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఇందిరాగాంధీ హయాంలో 1969 తెలంగాణ పోరాట ఫలితంగా ఏర్పాటైన హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కొని ప్రభుత్వం అమ్మాలనుకోవడం అత్యంత హేయమైన చర్య అన్నారు ప్రతి పనికి ఇందిరమ్మను గుర్తుచేసే కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎందుకు ఇందిరమ్మ చొరవతో ఏర్పాటైన హెచ్ సి యూ భూములను లాక్కోవాలని చూస్తున్నారో చెప్పాలన్నారు. అత్యంత సహజసిద్ధంగా ఏర్పాటైన అడవిని అందులో తలదాచుకున్న వన్యప్రాణులని లెక్కచేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పగలు రాత్రి తేడా లేకుండా బుల్లోజర్లను దింపి వాటిని చెల్లాచెదురు చేయడం తెలంగాణ ప్రజలందరి హృదయాలను కలిచి వేస్తుందన్నారు. చంద్రబాబు హయాంలో తన అనుచరుడు బిల్లీ రావుకు కట్టబెట్టిన ఈ 400 ఎకరాల భూమిని ఆ తర్వాత ఏర్పాటైన రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేయడంతో బిల్లీ రావు సుప్రీంకోర్టులో ఛాలెంజ్ చేస్తే ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు అప్పటి నుండి సుప్రీం కోర్టులో ఆ భూమిని కాపాడుకునేందుకు వాదనలు వినిపిస్తూ వచ్చాయాన్నారు. కేసీఆర్ హయాంలో ఆ భూమి అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కాపాడారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తుది తీర్పు రాగానే ప్రభుత్వం ఆ భూముల్ని అమ్మి సొమ్ము చేసుకోవాలనుకోవడం దారుణం అన్నారు. హైదరాబాద్ నగరంలో జీవవైవిధ్యానికి నెలవైన ఈ భూమిని కాపాడాల్సిన ప్రభుత్వమే నేడు కార్పొరేట్లకు అప్పగించడం మూర త్వమన్నారు. గత కొన్ని రోజులుగా అటు విద్యార్థులు ఇటు పౌర సమాజం జీవవైవిధ్యం కాపాడాలని పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా రాత్రింబవళ్లు వందలాది జెసిబి లతో చెట్లను తీసివేస్తూ వన్యప్రాణుల్ని చెదరగొట్టడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ పార్టీది ద్వంద వైఖరిని ఒక వైపు అధినాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేత పట్టుకొని రాజ్యాంగ పరిరక్షణ యాత్రలు చేస్తుంటే తెలంగాణలో మాత్రం రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తుందన్నారు. గతంలో రోహిత్



వేముల మృతి సందర్భంగా హెచ్ ఈ కు విచ్చేసి హక్కుల కోసం మాట్లాడిన రాహుల్ గాంధీ ఇవాళ అదే హెచ్ సి యూ విద్యార్థుల్ని గొడ్డులను బాదినట్టు బాదుతుంటే ఎందుకు స్పందించడం లేదన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ కార్పోరేటీకరణను వ్యతిరేకిస్తుంటే ఇక్కడ గల్లీ కాంగ్రెస్ మాత్రం ప్రభుత్వ భూముల్ని కార్పొరేట్లకు పంచుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విద్యార్థుల చమటతో అధికారంలోకి వచ్చిందో నేడు అదే విద్యార్థుల నెత్తురు కళ్ళ చూస్తుందన్నారు. ప్రభుత్వం నడపడంలో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అప్పు పుట్టడం లేదనే సాకుతో తెలంగాణ ఆస్తుల్ని అమ్మేందుకు సిద్ధపడిందన్నారు గతంలో భూముల అమ్మకాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ నేడు ఎక్కడ దొరికితే అక్కడ భూముల్ని అమ్మి సొమ్ము చేసుకోవాలని చూస్తుందన్నారు. అత్యంత ప్రజాస్వామ్య యుతంగా తమ నిరసనను తెలియజేస్తూ పశుపక్షాదుల పైన తమ కరుణను చూపిన హెచ్ సి యు విద్యార్థుల మీద కాటిన్యాన్ని ప్రదర్శిస్తూ లాఠీచార్జి చేయడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం ఏడో గ్యారెంటీ అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ దానిని మర్చిపోయి ప్రవర్తించడం సరికాదన్నారు. ప్రజా పాలన పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలో బుల్డోజర్ రాజ్యాన్ని నడిపిస్తుందన్నారు. అందిన కాడికి లూటీ ఎదురిస్తే లాఠి ఇదే సిద్ధాంతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలిస్తుందని దీనిని తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని,రాబోయే రోజుల్లో వీటికి కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





రామచంద్రాపురం మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న సన్నబియ్యాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో గల రేషన్ దుకాణంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, తహసిల్దార్ సంగ్రామ్, పరమేశ్ యాదవ్, పర్స శ్యామ్ రావు, ఐలేష్, రాజు, మవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో

### వెలుగులు నింపాలనే

### లక్ష్యంతోనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం

### ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. నార్సింగి మండల కేంద్రంలో రామాయణం పేట పట్టణంలో గురువారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అయన పేర్కొన్నారు. నార్సింగ్ మండలంలో 7 లక్షల 812 రూపాయలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా లబ్ధి పొందడం జరిగిందని, అలాగే రామాయంపేట పట్టణంలో కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ 18 లక్షల 20వేల రూపాయలు తొమ్మిది గ్రామాల్లోని 18 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు అలాగే సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో భాగంగా 19 మందికి 9, లక్షల 77 వేల రూపాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నార్సింగ్ తాసిల్దార్ కరీం,రామాయంపేట తాసిల్దార్ రజని, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై కేసీఆర్ సమీక్ష



సిద్దిపేట్ మేజర్ న్యూస్ ప్రతినిధి: (బీఆర్ఎస్) రజతోత్సవ మహాసభ ఏర్పాట్లను సమీక్షించేందుకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లా ముఖ్య నేతలతో ఎర్రవల్లి నివాసంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రావు, సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు షేర్ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చంటి క్రాంతి కిరణ్, పద్మ దేవేందర్ రెడ్డి, పార్టీ నేతలు జయపాల్ రెడ్డి, ఆదర్శ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఏప్రిల్ 27న నిర్వహించనున్న రజతోత్సవ మహాసభను ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించేందుకు నేతలు కృషి చేయాలని కేసీఆర్ సూచించారు. ఈ మహాసభలో 10 లక్షల మంది తరలివచ్చే అవకాశం ఉండడంతో అన్ని ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. సభను విజయవంతం చేసేందుకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ,

నేతలందరూ సమష్టిగా కార్యాచరణ రూపొందించేలాసభ విజయవంతం అయ్యేలా జిల్లాల వారీగా బాధ్యతలు కేటాయించి, బూత్ స్థాయిలో సమన్వయం చేసుకోవాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను ప్రధాన అంశంగా తీసుకుని సభలో పార్టీ భవిష్యత్ కార్యాచరణను వెల్లడించేందుకు సిద్ధంగా ఉండాలని నేతలకు సూచించారు. "బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం చారిత్రకంగా నిలిచేలా కార్యాచరణ రూపొందించాలి" అని ఆయన స్పష్టం చేశారు.

# పెద్దోళ్ల బియ్యం పేదలకు పంపిణీ చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే సాధ్యం

## : టి జి ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

### ● సంగారెడ్డి 28వ వార్డులో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన టిజిఐఐసి చైర్మన్, జిల్లా కలెక్టర్. జిల్లాలో అన్ని రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....రేషన్ కార్డు ఉన్న నిరుపేదలందరికీ ధనవంతులు తినే నాణ్యమైన సన్న రకం బియ్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి సంగారెడ్డి పట్టణంలోని 28వ వార్డులోని చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రేషన్ దుకాణాలలో గత ప్రభుత్వంలో నాసిరకం బియ్యం సరఫరా కావడంతో ప్రజలు ఎవరు ఆ బియ్యం తినకపోవడంతో రీసైక్లింగ్ జరగడం లేదా దళారుల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లడం జరుగుతుందన్న విషయాన్ని గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం రైతులకు సన్న రకం ధాన్యానికి రాష్ట్రంలో రైతుల వద్ద క్వింటాల్కు రూ 500 రూపాయలు బోనస్ గా అధికంగా చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. కొనుగోలు చేసిన సన్నరకం దాన్యం ను మరాడించి సన్న రకం ఎఫ్ ఆర్ కె బియ్యాన్ని రాష్ట్రంలో రేషన్ కార్డులు ఉన్న నిరుపేదలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున పంపిణీ నీ ముఖ్యమంత్రి ఉగాది రోజున ప్రారంభించారన్నారు. రేషన్ దుకాణంలో సన్న రకం బియ్యం పంపిణీ చేయడం వల్ల నిరుపేదలకు పౌష్టికాలతో కూడిన నాణ్యమైన సన్న బియ్యం అందుతాయి అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోని 846 రేషన్ దుకాణాల ద్వారా 3 లక్షల 78 వేల రేషన్ కార్డులకు చెందిన 12 లక్షల పైగా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తే సన్నబియ్యం లో పౌష్టికాలతో కూడిన (ఎఫ్ ఆర్ కె) బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు .సన్న బియ్యం రేషన్ దుకాణాల్లో సరఫరా చేయడం వల్ల సన్నరకం పండించే రైతులకు మద్దతు





ధరకు రూ 500 రూపాయలు అదనంగా అందడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సన్నారకం బియ్యం అందుతుందని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోపాజి అనంత కిషన్, కూన సంతోష్, ప్రదీప్, డీలర్ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ లోన్ ఇన్ స్పెక్టర్ అంతన్నకు నివాళి అర్పించిన

## బీసీ సంక్షేమశాఖ అధికారి జగదీష్

సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్..సంగారెడ్డి కలెక్టరేట్ లోని బీసీ కార్పొరేషన్ కార్యాలయం లో లోన్ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తున్న ముదిరాజ్ అంతన్న బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అంతన్న ఉదయం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అంతన్న స్వగ్రామమైన సదాశివపేట మండలంలోని వెంటాపూర్ లో సాయంత్రం బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి అంతన్న మృతదేహానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అంత్యక్రియల నిర్వహణకు బీసీ సంక్షేమ శాఖ తరపున రూ.30 వేలు అందజేశారు. లోన్ ఇన్ స్పెక్టర్ గా అంతన్న అందజేసిన సేవలను బీసీ సంక్షేమశాఖ అధికారి జగదీష్ గుర్తు చేసుకున్నారు.ప్రభుత్వ ఉద్యోగిగా అంతన్న బీసీ కార్పొరేషన్ లో వివిధ హోదాలో 36 ఏళ్ళ పాటు విలువైన సేవలు అందజేశారన్నారు. అంతన్న ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అంతన్నకు నివాళి అర్పించిన వారిలో బీసీ సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది వున్నారు.



# వైద్యం వికటించి వ్యక్తి మృతి

## - కుటుంబ సభ్యుల ఆవేదన

## పైడిగుమ్మల్ గ్రామంలో విషాదం






సంగారెడ్డి క్రైమ్ మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన చీమల నవీన్ (37) గత మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతూ సంగారెడ్డి హెూప్ న్యూరో హాస్పిటల్లో చేరాడు. అయితే, అక్కడి వైద్యులు అతని ఆరోగ్యం విషమించిందని ప్రకటించి వెంటిలేటర్పై ఉంచారు. కుటుంబ సభ్యులను దగ్గరకు రానివ్వకుండా చికిత్స కొనసాగిస్తున్నారు. బుధవారం రోజు హాస్పిటల్ యాజమాన్యం అతన్ని వేరే హాస్పిటల్కి తరలించాల్సిన అవసరం ఉందని, ముందుగా బిల్లును పూర్తిగా చెల్లించాల్సిందిగా కుటుంబ సభ్యులను కోరింది. ఆపరేషన్, చికిత్స పేరుతో భారీగా బిల్లు వసూలు చేసిన తర్వాతే అతని పరిస్థితి గురించి కుటుంబానికి వివరాలు ఇచ్చారు. అయితే, షిఫ్ట్ చేయడానికి వచ్చేసరికి నవీన్ అప్పటికే మరణించినట్లు తేలింది.ఇది తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. "మా కుమారుడి మృతదేహాన్ని వేరే హాస్పిటల్కి తరలించాలంటూ ముందుగా అన్ని డబ్బులు వసూలు చేశారు. కానీ, అసలు అప్పటికే చనిపోయి ఉన్నాడని తర్వాత తెలిసింది. మమ్మల్ని మోసం చేశారు" అని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది.ఈ ఘటనపై వైద్యశాఖ అధికారులు స్పందించి వైద్యుల నిర్లక్ష్యం, హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలంటూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు.

# కొండాపూర్ ఆర్ఐ సస్పెన్షన్ తహసిల్దార్ బదిలీ

## వారసత్వ ధ్రువీకరణ పత్రం

### మంజూరులో అవకతవకలకు కలెక్టర్ ఆగ్రహం

కొండాపూర్ మేజర్ న్యూస్: వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు లో అవకతవకలకు పాల్పడిన కొండాపూర్ ఆర్ఐ మహాదేవు సస్పెన్షన్ , వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు పర్యవేక్షణ నిర్లక్ష్యం కారణం గా తాసిల్దార్ ఏస్తేరు అనిత ను నారాయణఖేడ్ ఆర్ డి ఓ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారిగా బదిలీ చేస్తూ చేస్తూ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొండాపూర్ మండలం లో ఆర్ ఐ తప్పుడు పంచనామా నివేదిక ఆధారంగా తహసిల్దార్ వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు చేశారు. ఈ విషయం కలెక్టర్కు బాధితులు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపిన కలెక్టర్ , ఆర్ ఐ ని సస్పెన్షన్ చేస్తూ తాసిల్దార్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు.

# గ్రూప్ I విజేత పూజ యాదవ్ కు సన్మానం

సంగారెడ్డి మేజర్ న్యూస్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ సర్వీస్ ఫలితాలలో సంగారెడ్డికి చెందిన కే . పూజ యాదవ్ రాష్ట్రస్థాయిలో 26 వ జనరల్ ర్యాంక్ సాధించినందుకు , ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి అధ్యక్షులు , మోటివేషనల్ ట్రైనర్ కొంక రాజేశ్వర్, సంగారెడ్డి జిల్లా వీర శైవ లింగాయత్ సలహాదారులు అనిమిశెట్టి జయప్రకాష్ అభినందనలు తెలిపి సన్మానించడం జరిగింది. సంగారెడ్డికి చెందిన విశ్రాంత ఎంఈఓ అంజయ్య గారి కూతురు పూజ యాదవ్ ప్రణాళిక బద్ధంగా చదివి తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నందుకు ... తనకు తల్లిదండ్రుల ప్రోత్సాహం , తాను పనిచేస్తున్న శాఖలో నిబద్ధతో పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతోపాటు ఎన్నో ప్రశంసలు పొందిన నాన్నగారి స్ఫూర్తితో... సమాజానికి సేవ చేయాలంటే సివిల్ సర్వీస్ లక్ష్యంగా పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లి ఈ విజయాన్ని సాధించినట్లు కే పూజా యాదవ్ పేర్కొన్నారు. పూజా యాదవ్ తో పాటు తండ్రిగారైన అంజయ్య ను అభినందించడం జరిగింది.

# సిద్దిపేటలో పర్యావరణ సమతుల్యతపై జాతీయ సెమినార్

సిద్ధిపేట:మేజర్ న్యూస్: సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్ సహకారంతో రాజనీతి శాస్త్ర విభాగం ఐ.క్యూ.ఏ.సి,జువాలజీ విభాగం ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు పర్యావరణ సమగ్ర అభివృద్ధి అనే అంశంపై ఈనెల 3,4న రెండు రోజుల పాటు జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నామని తెలిపారు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సునీత.ఈ సందర్భంగా బుధవారం పత్రికా ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి సామాజిక శాస్త్రవేత్తలు, పరిశోధకులు,విద్యార్థులు ఈ జాతీయ సెమినార్ లో పాల్గొంటారని ఆసక్తి కలిగిన అభ్యర్థులు హాజరు కావాల్సిందిగా కోరారు.ఈ సదస్సుకు కన్వీనర్లుగా యన్.హరిబాబు,డా.అయోధ్య రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ సి.హెచ్ మధుసూదన్ లు వ్యవహరిస్తారని తెలిపారు.



# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## : మెదక్ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బట్టి ఉదయ్ పటేల్

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మెదక్ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బట్టి ఉదయ్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్నూరు కాపు సంఘానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. మున్నూరు కాపులు రాజకీయ ఆర్థికంగాచైతన్యవాంతులుగా కావాలన్నారు .ఎదగాలన్నారు. రాబోయే ఏప్రిల్ మే నెలలో హైదరాబాదులో మున్నూరు కాపు సంఘం ఘర్షణ ఉంటుందన్నారు. కొత్తగా ఏర్పటైనా మండల మ-ఎనూరుకాపు కార్యవర్గానికి శాలువాలతో సన్మానిచడంతో పాటు నియామకాలు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు బుగుడాల సాయిలుపటేల్ ఉపాధ్యక్షులు గంగన్న గారి సుభాష్



పటేల్ ప్రధాన కార్యదర్శి రాధాకిషన్ పటేల్ సహాయ కార్యదర్శి ఎల్లయ్య పటేల్ కోశాధికారి రాములు.పటేల్ మోహన్ సార్ అధిక సంఖ్యలో మున్నూరు కాపు సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాలిగాం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి అధికార ప్రతినిధి బండారి శ్రీకాంత్ రావు ,

### గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూర్ మల్లారెడ్డి.

గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మండలం జాలిగాం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టి పి సి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మరియు గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూర్ శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది పేదల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వమని మా కాంగ్రెస్ ప్రభుత్వం అని సన్న బియ్యంతో మ-రోసారి నిరూపితమైందని వారున్నారు హామీలలో ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వందనాలు పొందుతున్న ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు దేశంలో ఏ ప్రభుత్వం చేయని కార్యక్రమం రెండు లక్షల రుణమాఫీ చేపట్టి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు అనంతరం జాలిగామ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మాచారం మల్లయ్య యాదమ్మ దంపతుల కుమార్తె వివాహానికి పుస్తె మట్టలు అందజేశారు నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపడుచు వివాహానికి తన వంతు సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి గోపాల్ రావు దిగులు తాజా మాజీ సర్పంచ్ భాను ప్రసాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనుమంత్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆత్మ కమిటీ డైరెక్టర్లు మామిడి కృష్ణ బుచ్చిరెడ్డి రాజలింగం గౌడ్ సయ్యద్ బాబా జానీ గాడ్ జాలిగామ గ్రామ అధ్యక్షులు నాయకం శ్రీనివాస్ జాలిగామ ఇంద్ర కమిటీ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు నాయకులు పాల్గొన్నారు. గజ్వేల్ మండలం జలిగమా గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి అధికార ప్రతినిధి బండరు శ్రీకాంత్ రావు మరియు గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ఈ సందర్భంగా వారు పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం అని సన్న బియ్యం తో మరోసారి నిరూపితమైందని వారు అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో



ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్నలు పొందుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు దేశంలోనే ఏ ప్రభుత్వం చేయని సహొూసోపేతమైన కార్యక్రమం రెండు లక్షల రుణమాఫీ చేపట్టి రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేసి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది అన్నారు అనంతరం జాలిగామ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మాచపురం మల్లయ్య యాదమ్మ దంపతులకు కుమార్తె వివాహనికి పుస్తే మట్టెలు అందజేశారు నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపడుచు వివాహానికి తన వంతు సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గోపాల్ రావు, తీగులు మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంత రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, బుచ్చిరెడ్డి, రాజలింగం గౌడ్ ,జానీ గౌడ్, జాలిగామ గ్రామ అధ్యక్షులు నాయకం శ్రీనివాస్ ,జాలిగామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు జాలిగామ ప్రజలు పాల్గొన్నారు.

# పుల్కల్ మండల కేంద్రంలో సన్న బియ్యం పథకం కార్యక్రమం ప్రారంభం

మండల కేంద్రం పుల్కల్ లో.. రేషన్ షాపులలో సన్న బియ్యం పథకం అమలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలోని పుల్కల్ షాప్ నెంబర్ 2 మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మాణిక్యం, మండల ప్రధాన కార్యదర్శి ఎట్టి శ్రీనివాస్ సన్న బియ్యం పథకం అమలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం అమలు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఎన్నికలలో ఇచ్చిన హామీలే కాకుండా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని కొనియాడారు. అందోలు నియోజకవర్గం లో మంత్రి దామోదర్ రాజనర్సింహ పాలన రాష్ట్రంలోనే అందోల్ నియోజకవర్గం మొదటి స్థానంలో నిలుస్తుందని అన్నారు. సన్న బియ్యం పథకం నీరు పేదలకు కళ్ళలో ఆనందం నింపింది అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ్యం నరసింహ కి పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. గ్రామ , గ్రామాన, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొంగ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మన్నె విట్టల్, కనిగిరి దత్తు, పెంటయ్య, సంజీవులు, ప్రజలు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలు కూల్చివేత



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో అక్రమంగా నిర్మించిన కమర్షియల్ షెటర్లని, ఇంటి నిర్మాణాలను స్థానికుల ఫిర్యాదు మేరకు కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు . అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ యంత్రాంగం స్థానికులు పాల్గొన్నారు.

# ధర్మాపూర్ గ్రామంలో రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఇంత గొప్ప పథకం అమలు కాలేదు. దేశంలో మొట్టమొదటిసారిగా ఆహార భద్రత చట్టాన్ని సోనియా గాంధీ తీసుకొచ్చారు. హుజూర్ నగర్ లో పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం. శ్రీమంతులే కాదు పేద ప్రజలు సన్న బియ్యం తినాలి . రాష్ట్రంలోని 3.10 కోట్ల మందికి చేకూరుతున్న లబ్ధి. సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం. ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలంలోని ధర్మాపూర్ గ్రామంలో బుధవారం నాడు రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ పటేల్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు ప్రారంభించారు,ప్రవీణ్ పటేల్ మాట్లాడుతూ ఒకనాడు తెల్లన్నం అంటేనే తెల్వకుండే పండగ పూటనే తినేది నేడు ప్రతీ పేదవాడికి మూడుపూటలా అన్నం పెట్టాలని శ్రీమంతుడే కాదు ప్రతీ పేదవాడు సన్న బియ్యం తినాలని బీప్రారంభించిందన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా ఆహార భద్రత చట్టాన్ని సోనియా గాంధీ తీసుకొచ్చారన్నారు, అని తెలిపారు. ఈయొక్క కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఖదీర్,గ్రామ యూత్ అధ్యక్షుడు పాండురంగ రెడ్డి,సీనియర్ నాయకులు శాంత కుమార్,వెంకట్ రెడ్డి,ఉస్మాన్,ఖజమీయ, చాంద్ సాబ్,వహీద్ అలి,ఫక్కిర్ మునిరోద్దీన్,గొల్ల మల్లయ్య,బస్వరాజు, నాజిమ్,అమ్రోద్దీన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ ను ఢీ కొట్టిన కారు -నలుగురికి తీవ్ర గాయాలు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మోటార్ సైకిల్ ను ఢీకొన్న కారు ఈ ఘటన కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం ఎక్స్ రోడ్ వద్ద బుధవారం చోటుచేసుకుంది.కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన వి.రవీందర్40 తండ్రి నారాయణ,భార్య స్వాతి,35 కూతురు వర్షిని6,కుటుంబ సభ్యులతో కలిసి కుకునూరుపల్లి నుండి ఐనాపూర్ గ్రామానికి వెళ్లే క్రమంలో కరీంనగర్ నుండి హైదరాబాద్ వెళ్తుండగా కార్ లకడారం ఎక్స్ రోడ్ వద్ద మోటార్ సైకిల్ ను ఢీకొని మరియు హోటల్ ప్రహరీ గోడను మరొక బైకును ఢీ కొట్టింది. కారులో ఉన్న మనోహర్ రెడ్డికి స్వల్పంగా గాయాలు వీరిని 108 అంబులెన్సులో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు.

## నిండు పార్లమెంట్ సభలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానించిన కేంద్రమంత్రి అమిత్ షా

**- సమానత్వాన్ని కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ మాకు దేవుడే, -టిపిసిసి ఆదేశాల మేరకు జయ బాపు జై భీమ్ జై సంవిధాన్ విస్తృత ఇస్తాయి సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఈ కార్పొరేషన్ చైర్మన్ నాగపురి క్రితం**

గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు శ్రీ. తూంకుంట నర్సారెడ్డి గారి అధ్యక్షతన వారి క్యాంప్ కార్యాలయం నందు ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ గజ్వేల్ నియోజకవర్గ విస్తృత స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి గౌరవ టి.పి.సి.సి దళిత విభాగం – చైర్మన్ – ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ లిశ్రీ నాగరిగారి ప్రీతమ్‌లి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రీతమ్ గారు, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి గారు మాట్లాడుతూ...స్వాతంత్రం తెచ్చిన నాడు బిజెపి పార్టీ ఏడ ఉన్నది అంబేద్కర్ గారిని నిండు పార్లమెంటులో అమిత్ షా అవమానపరిచిండు ఓటు హక్కు కల్పించి సమానత్వాన్ని కల్పించిన అంబేద్కర్ మాకు దేవుడే అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు ఆపాలి.





జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. నియోజకవర్గ పరిధి లోని మండల, గ్రామ నాయకులు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర ను ప్రతి ఒకరూ బాధ్యతగా పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కావున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈ ఉద్యమాని గ్రామ గ్రామానికి తీసికెళ్లి ప్రజలను చైతన్యం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు ఇంచార్జిలు గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో బుధవారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ చత్రపతిగా పిలుచుకునే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించామన్నారు. గౌడ కులస్తులకే కాకుండా బహుజన వాదంతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,అని ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు బజార్ సిద్ధ గౌడ్, వెల్దుర్తి బాలరాజు గౌడ్, చిన్న అంజాగౌడ్,బాల గౌడ్,బజార్ కొండగౌడ్, రంజిత్ గౌడ్,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,నవీన్ గౌడ్, బొప్పారం రాజు గౌడ్,చంద్రకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి




కొండాపూర్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బియ్యం పంపిణీ కొండాపూర్ మండలంలోని హరిదాస్ పూర్ గ్రామంలో పంపిన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆధ్వర్యంలోనే పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని, ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్నట్టు పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. సంపన్న వర్గాల ప్రజలు ఉద్యోగం చేసే వారు మాత్రమే సన్న బియ్యం తినేవారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం లో తెల్లకార్డు ఉన్న ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యం తినే అవకాశం కలిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 12 నెలల్లోనే మండలంలో పలు గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జి.నరసింహులు మాట్లాడుతూ.. మండలంలో నెలకొన్న సమస్యలు కాంగ్రెస్ మండల నాయకులకు, ఇతర నాయకులకు, పత్రిక సోదరులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్, నరసింహారెడ్డి, యూత్ ప్రెసిడెంట్ అశోక్, కిషన్ నాయక్, మల్లారెడ్డి, రాజు, ప్రవీణ్ గోపాల్, నాగేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని కోరారు



రామయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ పొందాలని కళాశాల అధ్యాపకులు రమేష్ కోరారు బుధవారం నిజాంపేట మండలంలోని చలిమెడ గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు ప్రభుత్వ కళాశాలలో ఉన్న వసతులను విద్యార్థులకు వివరించారు అనంతరం మాట్లాడుతూ అనుభవం గల అధ్యాపకులతో ఉచిత విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు బస్ పాస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు లక్షలాది రూపాయలు చెల్లించి ప్రైవేట్ కళాశాలలో చేరవద్దని ఆయన సూచించారు కళాశాలలో వస్తున్న ఫలితాలను ఆయన విద్యార్థులకు తెలియజేశారు విశాలమైన తరగతి గదులతో పాటు ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు.

## ప్రాచీన సాహిత్యంపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సునీత

సిద్ధిపేట:మేజర్ న్యూస్:సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రాచీన సాహిత్యం,కవితా రీతులు అనే సదస్సులో పురాణేతిహాసాల్లో ప్రసన్న కథా కలితార్థయుక్తి అనే అంశంపై ప్రసంగించారు అభినవ శుక పండిత,సమన్వయ సార్వభౌమ బిరుదాంకితులు అష్టావధాని బ్రహ్మశ్రీ గౌరీభట్ల రుక్మిణీ బాలముకుంద శర్మ. ఈ సంధర్భంగా నన్నయ కవితా లక్షణాలలో మొదటిదైన ప్రసన్న కథా కలితార్థ యుక్తి గురించి ఆయన వివరిస్తూ ఈ లక్షణం నన్నయకు ముందే పురాణేతిహాసాలలో కనిపిస్తుందని నిరూపించడమే ఈ ఉపన్యాస లక్ష్యమని చెప్పారు. ఇందులో భాగంగా శ్రీ రామాయణంలో అహల్య వృత్తాంతం,సీతాపహరణ,రావణ వధ మధ్య ప్రసన్న కథా కలితార్థయుక్తి ఉన్నదని సుగ్రీవుడిని వాలి బహిష్కరించడం,విభీషణుడిని రావణుడు బహిష్కరించడంలో ప్రసన్న కథా కలితార్థయుక్తి ఉందని తెలియజేసారు. అనంతరం వరాహ పురాణంలో,దేవీ భాగవతంలో ఉన్న ప్రసన్న కథా కలితార్థ యుక్తికి సంబంధించిన అంశాలను సైద్ధాంతికంగా నిరూపణ చేశారు. పురాణాల్లో ప్రసన్న కథా కలితార్థయుక్తి,రామాయణంలో ప్రసన్న కథా కలితార్థయుక్తి, భారతంలో ప్రసన్న కథా కలితార్థయుక్తి అనే అంశాలపైన భావి పరిశోధకులు పరిశోధన చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ సునీత కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు విభాగాధిపతి డా. మట్టా




సంపత్ కుమార్,తెలుగు విభాగ అధ్యాపకులను అభినందిస్తూ ప్రాచీన సాహిత్యంపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. అనంతరం బ్రహ్మశ్రీ గౌరీభట్ల రుక్మిణీ బాల ముకుంద శర్మను ఘనంగా సత్కరించారు ప్రిన్సిపల్ సునీత. ఈ కార్యక్రమంలో పిట్ల.దాసు,యన్. వెంకట రమణ,సంపత్,రామస్వామి,నరేష్, నర్సింలు,శైలజ,రమణ,సాయి సురేష్ తో పాటు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ



రాయపోల్ మేజర్ న్యూస్: రాయ–పోల్ మండల కేంద్రం లోని, దౌల్తాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే నిరుపేద కుటుంబాలు కూడా సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు. మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, కిష్టారెడ్డి జనార్దన్ రెడ్డి ప్రశాంత్ . ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, పడాల మల్లేశం, సంపత్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని గడ్డపోతారం మున్సిపాలిటీ కాజీపల్లి గ్రామంతో పాటు అందూరు గ్రామంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలు చేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు కొండా రాజు, నర్సింగరావుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో పేద ప్రజలకు 6 కిలోల ఉచిత సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ ప్రభుత్వ గ్యారెంటీ అందరికీ ఆహారం అందించడమేనని అప్పుడే పౌష్టిక సమాజం నిర్మాణం జరుగుతుందన్నారు.




వచ్చే ఐదు సంవత్సరాలు పేద ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సతీష్ కుమార్, ఆంజనేయులు, నరసింహ, వెంకటేష్ ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

### అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని

# ముగ్గురు పిల్లల్ని ఊపిరాడకుండా చేసి చంపిన కన్నతల్లి

✦ పోలీసుల అదుపులో హంతకురాలు ఎ 1 రజిత ఏ లావణ్య, ఎ 2 ప్రియుడు సూరు శివ కుమార్
వివరాలు వెల్లడించిన: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్

సంగారెడ్డి క్రైమ్ మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్ మాట్లాడుతూ సంచలన వివరాలు వెల్లడించారు. కుటుంబ జీవితంలో కల్లోలం రజిత ఏ లావణ్య 2013లో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న సమయంలో తనకన్నా 20 ఏళ్లు పెద్దవాడైన అవురిచింతల చెన్నయ్య (తండ్రి లేట్ రామయ్య)తో వివాహమైంది. వీరికి ముగ్గురు పిల్లలు (1. సాయి కృష్ణ – 12 సం., 2. మధుప్రియ – 10 సం., 3. గౌతమ్ – 8 సం.) కలిగారు. వీరి స్వస్థలం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెదక్పల్లి గ్రామం. గత మూడేళ్లుగా అమీన్పూర్ గ్రామంలోని రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉండేవారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్గా, రజిత ప్రైవేట్ స్కూల్ టీచర్గా పని చేసేవారు. అక్రమ సంబంధం – పతనం వైపు దారి ఆరు నెలల క్రితం రజిత తన 10వ తరగతి సహాధ్యాయి సూరు శివ కుమార్తో గేట్ టుగెదర్ పార్టీలో కలుసుకుంది. అప్పటి నుంచి వారిద్దరి మధ్య స్నేహం ప్రేమగా మారింది. రోజువారీ చాటింగ్, వీడియో కాల్స్, తరచూ భౌతికంగా కలవడం మొదలయ్యింది. భర్తతో వయస్సు తేడా ఎక్కువ కావడం, మనస్పర్థలు ఉండడంతో రజిత, శివను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంది. అయితే పిల్లలు అడ్డు అని భావించిన ఆమె, వారిని హత్య చేయాలని కుట్ర పన్నింది. మార్చి 27, 2025న రాత్రి 10 గంటలకు భర్త డ్యూటీకి వెళ్లిన తర్వాత, మొదట పెద్దకొడుకు సాయికృష్ణ, అనంతరం కూతురు మధుప్రియ, ఆ తర్వాత చిన్నకొడుకు గౌతమ్ను ఒకరి తరువాత ఒకరిని టవల్తో ముక్కు, మూతపైన




అదిమిపట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేసింది. హత్యకేసును పరిశీలించిన పోలీసులు రజిత ఏ లావణ్య, శివ కుమార్ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో హత్యకు శివ కుమార్ ప్రేరేపించినట్లు వెల్లడైంది. నిందితులిద్దరినీ రిమాండ్కు తరలించామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, అమీన్ పూర్ ఇన్స్పెక్టర్ నరేష్, పటాన్చెర్ డీఐ రాజు, అమీన్ పూర్ ఎస్ఐ సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో పేదలందరికీ సన్న బియ్యం

### - ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని గాంధీ నగర్ లో సన్న బియ్యం రేషన్ బియ్యాన్ని పథకాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పాటు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం తినాలని ఉద్దేశంతోనే సన్న బియ్యం పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు కాబట్టి గత ప్రభుత్వంలో దొడ్డిబియ్యం ఇచ్చేవారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉండాలని ఉద్దేశంతోనే సన్న బియ్యం ఇస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ,మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని గత ప్రభుత్వం లాగా హామీలు ఇచ్చి మర్చిపోయే ప్రభుత్వం కాదని పేద ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల పక్షపాతి కాబట్టి ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలోనే ఎక్కడలేని విధంగా తెలంగాణలో మాత్రం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్నామంటే గొప్ప శు



భ కార్యక్రమాన్ని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి, ఎమ్మార్వో విజయలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, నాయకులు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవీంద్ర గుప్తా, మామిళ్ళ కృష్ణ, దుర్గం నగేష్, పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేశారు.

# సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలకు ఒక వరం



మద్దూరు/ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు, దూల్మిట్ట, తోర్నాల, జాలపల్లి, వల్లంపట్ల, గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలను చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి ఉమ్మడి మద్దూరు మండలం మాజీ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడంలో భారతదేశంలో ప్రథమ స్థానంలో నిలిచిందని వారు తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని వారు తెలిపారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు పేద ప్రజలకు దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా అందించేవారు అని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే భారతదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారులు మధుసూదన్, రహీం, ఇంచార్జ్ ఎంపీడీవో వీర రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం, సాయిలు, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి, మద్దూర్ మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు లలితారెడ్డి మద్దూర్ మండల ఉపాధ్యక్షుడు మనోహర్, పార్టీ నాయకులు చెప్యాలా అనిల్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలి సస్పెన్షన్ పై డీఈవో ఉత్తర్వులు




సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్: రామచంద్రపురం మండలం ప్రాథమిక పాఠశాలలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన మయూరి నగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి (డీఈవో) వెంకటేశ్వర్లు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.డీఈవో తనిఖీ సందర్భంగా ఆమె ఉదయం 8:45 గంటలకు ఆలస్యంగా హాజరైనట్లు గుర్తించారు. అలాగే, అనుమతి లేకుండా ప్రైవేట్ వ్యక్తిని తరగతులు నిర్వహించేందుకు అనుమతించినట్లు విచారణలో తేలింది. ఈ వ్యవహారంపై చర్యగా ఆమెను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయంకై ఉద్యమిద్దాం

### తెలంగాణా కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్

చేర్యాల మేజర్ న్యూస్ : సర్వాయి పాపన్న స్ఫూర్తి తో సామాజిక న్యాయం కై నేటి యువత పోరాడాలని తెలంగాణా కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్, పిలుపునిచ్చారు బుధవారం రోజున స్థానిక పాత బస్టాండ్ వద్ద బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన, అనంతరం అరుణ్ మాట్లాడుతు,ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపన్న సమాజం బాగుండాలని కోరుకున్నాడు. అందుకు సిద్దమై కల్లుగీసే కత్తిని పక్కన పెట్టి ఖడ్గం చేతపట్టాడు. మొగలు సైన్యంపై తిరగబడ్డాడు. విజయం సాధించి మంచి పాలన అందించాడు. అందుకే వారి స్ఫూర్తితో నేడు సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలనీ ఆయన కోరారు.భారత రాజ్యాంగంలో చెప్పినట్టుగా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కై ఉద్యమించాలని పిలుపునిచ్చారు, పాపన్న గురించి నేటి తరానికి చెప్పడం తో పాటు కష్ట జీవుల తరుపున నిలబడి పోరాటం చేయడమే వారికి నిజమైన నివాళి అన్నారు. ప్రభుత్వాలు కల్లు గీత కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు, అందుకు కల్లు గీత వృత్తి రోజు రోజుకు తగ్గిపోతుందన్నారు,.భారత రాజ్యాంగంలో అంబేద్కర్ చెప్పిన విధంగా అన్ని రంగాలలో సమానత్వం కోసం పాటుపడాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని రాష్ట్ర శాసనసభలో చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని



పక్షంలో సర్వాయి పాపన్న , కంటమయ్య, రేణుక ఎల్లమ్మ స్ఫూర్తితో ఉద్యమానికి సిద్ధమవ్వాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్ష, కార్యదర్శులు అణగోని నర్సింలు, అకుల కనకయ్య, చేర్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్దులు గౌడ్,kgks చేర్యాల పట్టణ గౌరవాధ్యక్షులు అంబాల రాములు గౌడ్,kgks చేర్యాల పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు గుడాల గణేష్, పచ్చిమడ్ల రాములు,kgks నాయకులు గొట్టిపర్తి రాజు, పచ్చిమడ్ల సత్తయ్య,గుడాల రాజయ్య, అంబటి గోపాల్ ,గుడాల ఐలయ్య, పోతుగంటి యాదగిరి,బుడిగె సత్తయ్య , నేరెళ్ళ నరేష్,బుడిగె శ్రీనివాస్, బూడిద చేంద్రు,బూడిగే వెంకటేష్,రమేష్, తాళ్ళపల్లి, పోతుగంటి రమేష్, వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.